**కథ**

"కూర్చోండి" మర్యాదగా సీటు చూపించాడు రాఘవ. కాస్త ఇబ్బందిగా కూర్చుంది శారద. 'సహృదయ' సంస్థలో ఆర్గనైజర్ ఎదురుగా!

"చెప్పండి. నేనే సాయం చెయ్యగలను" రిక్వెస్ట్‌గా అడిగాడు.

# నాటకం

ఏం చెప్పాలో తెలియనట్లు గోడలకున్న నరీలను, టేబుల్‌పై ఉన్న ఫైళ్ళను చూస్తూండిపోయింది శారద. రాఘవ ఓపికగా ఆవిడ మాట్లాడటం కోసం చూడసాగాడు.

"నాకు ఒక్కడే కొడుకు. పేరు కళ్యాణ్. యు.ఎస్.ఎ.లో ఉంటాడు. ఎల్లుండి నా పుట్టినరోజు. ఆ రోజు నా కొడుకు, కోడలు, పిల్లలు నాదగ్గరే ఉంటే బాగుంటుందని.." ఎలా చెప్పాలా అని మధనపడుతూ ముక్కలుగా చెప్పింది.

రాఘవ తన ముందున్న ఫామ్స్‌లోంచి ఒకటి తీసి ఆమెకిచ్చి చెప్పాడు "ఇందులో ఇచ్చిన వివరాలు పూర్తి చేయండి"

శారద తీసుకొని పూర్తిచేయసాగింది. చాలా అప్లికేషన్స్ లాగే పేరు, వయసు, వృత్తి, హాబీలతోపాటు ఇంతాన వివరాలు, ఆరోగ్య వివరాలు, ఆహార నియమాలు వంటి అంశాలతో ఫేమిలీ ఫోటో కూడా జత చేయమనడంతో "ఇవి కూడా ఎందుకు?" ఆశ్చర్యంగా అడిగింది.

"మీ పిల్లలు మిమ్మల్ని పూర్తిగా సంతృప్తి పరచడానికి" చిరునవ్వుతో బదులిచ్చాడు.

శారదకి అర్థమయ్యింది. కళ్యాణ్, శ్రావణి, రింకు, రాజేష్‌ల పేర్లు వ్రాస్తుంటే ఆమెకు తెలియకుండానే నేయి ఉద్వేగంతో ఒణికింది. ఐదేళ్ళనాటి కొడుకు, కోడలు, పిల్లల ఫోటో జత చేసి ఫారమ్ తిరిగి ఇస్తూ "ఈ వివరాలన్నీ సీక్రెట్‌గా ఉంటాయా?" ప్రశ్నించింది.

"డోన్ట్‌వర్రీ మేడమ్. కంప్యూటర్ పర్యవేక్షణలో పూర్తి కాన్ఫిడెన్షియల్‌గా ఉంచుతాం. మిమ్మల్ని సంతృప్తి పరచగలిగితేనేగా మా బిజినెస్ రన్ చేయగలిగేది"

అదీ నిజమే అనుకొని అతను చెప్పిన మొత్తాన్ని కట్టి రసీదు తీసుకొని బయటపడింది శారద.

* * *

"రా! డేవిడ్. ఏదో టి.వి. సీరియల్‌లో యాక్ట్ చేస్తున్నావని విన్నాను. ఇంక ఇక్కడ జాబ్ మానేస్తావా?" లోనికి వచ్చిన డేవిడ్‌ని ప్రశ్నించాడు రాఘవ.

"ఎక్కడ బాస్. ఏదో ఛాన్స్ వుందంటే వెళ్ళాను. అరగంట పోర్షన్. అది కూడా నెక్స్ట్ మంత్‌లోనట. అప్పుడే వెళ్ళొచ్చని వచ్చేశాను" ఎదురుగా కూర్చుంటూ అన్నాడు డేవిడ్.

"ఇదిగో ఓ కొత్త కేసు" శారద పూర్తిచేసిన వివరాలను అందించాడు.

"కళ్యాణ్‌గా నేను ఓ.కె. మరి మిగతా కేరక్టర్లు?"

"ప్రీతి వస్తుంది. ఏపిల్‌ని, శ్యామ్‌ని చైల్డ్ కేరక్టర్లకి తీసుకెళ్ళండి"

"నిరుద్యోగులం మాకే అనుకుంటే పిల్లలకి కూడా తప్పడం లేదు ఈ నాటకాలు" నిట్టూర్చాడు డేవిడ్.

"మన అవసరాలు మనవి, వాళ్ళ ఇబ్బందులు వాళ్ళవి" తేలిగ్గా అన్నాడు రాఘవ.

కాగితాలు టేబుల్‌పై పెట్టి కాస్త ముందుకు ఒంగి "బాస్! ఈ నెలాఖరికి మా డాడీకి బైపాస్ సర్జరీకి డేట్ ఫిక్స్ చేశారు. నేను ఎలాగో చాలావరకు ఎమౌంట్ ఏర్పాటు చేశా! కానీ పోతే ఓ పదివేలు తగ్గుతోంది. మీరు ఇంకో అరడజను కేసులు చూస్తే, నా సమస్య తీరుతుంది. మా డాడీ ప్రాణం నిలబడుతుంది" రిక్వెస్ట్‌గా అడిగాడు.

"డేవిడ్. నీ బాధ నాకర్థం అయ్యింది. ఇప్పుడిప్పుడే మన వృత్తికి గుర్తింపు వస్తోంది. ఐ విల్ ట్రయ్ మై లెవల్ బెస్ట్. ఓ.కె. రేపు ఈ కేసును ఎలా డీల్ చెయ్యాలో, ఎలా బిహేవ్ చెయ్యాలో నువ్వు, ప్రీతి, పిల్లలు మీరే డిస్కస్ చేసి డిసైడ్ చేసుకోండి. ప్రీతి మ్యూజిక్ రూమ్‌లో ఉంది, వెళ్ళి కలు."

"ఓ.కె. బాస్. మళ్ళీ పనయ్యాకా కలుస్తాను" లేచాడు డేవిడ్.

* * *

ఎదురుగా మ్యూజిక్ నోట్ పెట్టుకుని దీక్షగా ప్రాక్టీస్ చేస్తోంది ప్రీతి.

"ఎక్సలెంట్. మ్యూజిక్ గురించి ఏమీ తెలియని నాకే ఇంత నచ్చింది. ఇంతకీ ఎవరు కంపోజ్ చేశారు నువ్వా?" చప్పట్లు కొడుతూ వస్తూ ప్రశ్నించాడు డేవిడ్.

"సర్లే! నేనయితే, హాయిగా శ్రీలేఖలా మ్యూజిక్ డైరక్టర్‌నే అవుదును. ఈ నాటకాల ఖర్చెందుకు? సాయంత్రం నేను, రాఘవ ఓ మిలట్రీ ఆఫీసరు ఇంటికి అన్నాచెల్లెళ్ళగా వెళుతున్నాం. ఆ మిలట్రీ అతని కొడుకు, కూతురు ఒకేసారి యాక్సిడెంట్‌లో పోయారుట. ఆయన కూతురు పియానో మీద ఈ సాంగ్ చాలా బాగా వాయిస్తుండిదట. అది ఆ ముసలాయనకు చాలా ఇష్టంట. రాగానే దీన్ని చేతిలో పెట్టి, చూడకుండా వాయించడం నేర్చుకోమని ఆర్డర్ వేశాడు బాస్. తప్పుతుందా?" కాస్త విసుగ్గా అంది ప్రీతి.

"హాయిగా నచ్చినవాడిని చూసి పెళ్ళి చేసుకోక, ఎందుకు చెప్పు నీకు ఈ ఉద్యోగం" దూరంగా ఉన్న స్టూలు, దగ్గరకి లాక్కుని కూర్చుంటూ అడిగాడు.

"నేను పెళ్ళి చేసేసుకుంటే అమ్మని, తమ్ముడు, చెల్లెళ్ళని నువ్వు చూసుకొంటావా? అయినా సినిమాల్లో, టి.వి.లో నటించడం పవిత్రమైనది అయినప్పుడు నిజ జీవితంలో నటిస్తే తప్పేముంది?" అలవోకగా పియానో మీటుతూ ప్రశ్నించింది.

"సరే సరే! బాస్ అన్నట్లు ఎవరి సమస్యలు వాళ్ళవి. ఇంతకీ నేను వచ్చింది ఇదిగో ఈ కేండేట్ ఇంటికి మనతో పాటు ఏపిల్‌ని, శ్యామ్‌ని తీసుకెళ్ళమని బాస్ ఆర్డర్. అక్కడ మనమెలా నటించాలో కూడా మనల్నే డిస్కస్ చేసుకోమన్నాడు. ఏపిల్, శ్యామ్ ఎక్కడా?"

అప్పుడే తలనించి పాదాలదాకా తడిసి ముద్దయిన ఏపిల్ పరుగున వచ్చి డ్రస్సింగ్ రూమ్‌లోకి దూరిపోయింది.

"ఏమయ్యింది?" ఆశ్చర్యంగా అడిగాడు ఆమె వెనకే లోనికి వచ్చిన జ్యోతిని.

"నథింగ్. ఓ కేసు అటెండై వస్తున్నాం అంతే" డేవిడ్ పక్క కుర్చీలో కూర్చుంటూ అంది జ్యోతి.

అర్థం కానట్లు చూశారు.


"యశోదరా నర్సింగ్ హోమ్ నుండి ఓ కేసు వచ్చింది. ఎవరో, ఒకామె కూతురు నీళ్ళలో మునిగి చనిపోవడం కళ్ళారా చూసి మెంటల్ షాక్‌కి గురైందిట. ఆమెకు షాక్ ట్రీట్‌మెంట్ ఇచ్చేందుకు ఓ పదేళ్ళ పాప కావాలంటే బాస్ ఏపిల్‌ని, నన్ను పంపాడు" మొహం మీద తడి మరకలు అద్దుకొంటూ ఆగింది.

"అయితే?" అయోమయంగా అడిగింది ప్రీతి.

"అయితే ఏముంది ప్రీతక్కా! ఆ పాపలాగే నన్ను ఓ స్విమ్మింగ్ పూల్లో దింపి మునుగుతూ లేస్తూ నీళ్ళలో మునిగిపోతున్నట్లు యాక్ట్ చేయమన్నారు. నాకు ఈత వచ్చుకదా! వాళ్ళు చెప్పినట్లే చేసి ఆకర్న మునుగీత కొడుతూ ఈ పక్కకి వచ్చేశాను. ఆ పేషంట్ మాత్రం వాళ్ళ పాపే, నేను అనుకుని బేబీ బేబీ అని అరుస్తూ క్రింద పడిపోయింది" డ్రస్ మార్చుకొని టవల్‌తో తల తుడుచుకొంటున్న ఏపిల్ చెప్పింది.

"ఆవిడకి బాగయ్యిందా?" ఆతృతంగా అడిగారు డేవిడ్, ప్రీతి.

ఏపిల్ తల తుడుస్తూ భుజాలు ఎగరేసి "ఏమో! ఆవిడ పడిపోగానే మమ్మల్ని వెళ్ళిపోమన్నారు. అయినా



వి.ఎస్.పద్మసుందరి

ఇది హారమ్‌లెస్ షాక్‌ట్రీట్‌మెంట్ కనుక, బ వ్వచ్చు అన్నారు డాక్టర్" చెప్పింది జ్యోతి.

చిన్నగా నిట్టూర్చాడు డేవిడ్. "ఈ ప్రపంచం లో సమస్యలు లేని మనిషే లేడనిపిస్తోంది."

"సమస్యలు ఉండటం కాదు. వాటికి ప ష్కారానికి కూడా మనుషుల్ని, మమతల్ని కొనుక్కోవలసి రావడం బాధాకరం" ప్రీతి అంది.

"ప ! మనవల్ల మానసిక ఆనందమేకాక, ఆరోగ్యం కూ కలుగుతుందంటే కాస్త ఊరటగా లేదూ" నిర్లిప్తం నవ్వుతూ అంది జ్యోతి.

వాతావరణం ంభీరంగా మారిపోయింది.

"సరేకాని, ఏ ం ఇక్కడ సమావేశమయ్యారేమిటి?" ప్రశ్నించింది జ్యో .

"ఏముంది? మామూలే. నాకు ప్రీతి, ఏపిల్, శ్యామ్‌లకు ఒక ఎసైన్‌మెంట్ వచ్చింది. దానిగురించి ఒక ఐడియా ఏర్పరుచుకుందామని" డేవిడ్ బదులిచ్చాడు.

"శ్యామ్ రాలేదేమో ఇంకా" జ్యోతి అంటుండగానే సుడిగాలిలా వచ్చాడు పన్నెండేళ్ళ కుర్రాడు. ఆయాసంతో రొప్పుతూ డేవిడ్ కాళ్ళముందు కూలబడిపోయాడు.

"అరే! ఆ పరుగేమిటి? ఆ ఆయాసమేమిటి?" కంగారుగా అడిగాడు డేవిడ్.

"ముందు ఈ నీళ్ళు త్రాగు శ్యామ్" అందించింది హడావిడిగా ప్రీతి.

గబగబా నీళ్ళు తాగి సద్దుకోవడానికి దాదాపు ఐదు నిమిషాలు పట్టింది శ్యామ్‌కి.

"అంకుల్, ఆంటీ, ఈరోజు నన్ను తీసుకెళ్ళిన కస్టమర్ అస్సలు మంచివాడు కాదు. నాకేమో రాఘవ సార్, ఊరికే వాళ్ళ అబ్బాయిలా రోజంతా అతనితో ఉండి యాక్ట్ చెయ్యాలని చెప్పారు. కానీ అతను నా చేత దొంగతనం చేయించాలని చూశాడు. మైగాడ్, ఎలాగో బయటపడ్డాను" స్పీడుగా చెప్పాడు.

"దొంగతనమా?" షాక్ తిన్నట్లు అన్నారు అంతా.

"ఆ! అతనేం చెప్పాడో తెలుసా? నేను, అతను కలిసి

జ్యూయలరీ షాపునకు వెళతాము. అంటే ముందు అతను, అతనికి ఒక అడుగు వెనగ్గా నేను. అక్కడతను బ్రాస్‌లెట్స్, డైమండ్ రింగ్ చూపించమంటాడుట. వాళ్ళవి చూపిస్తుంటే నేను, వాళ్ళు గమనించకుండా ఒకటి రెండు రింగ్స్ నొక్కేసి బాత్‌రూమ్‌కి వెళ్తాననో, నేను బయట ఆడుకొంటాననో చెప్పి వచ్చేయాలి.

అతను కాసేపు ఏవో చూసినట్లు నటించి ఏవీ నచ్చలేదని వచ్చేస్తాడు. బయటకి వచ్చి నాదగ్గర జ్యూయలరీ వసూలు చేసుకొంటాడుట.”

“అంటే అతని ఉద్దేశ్యం ఏమిటి?” ఆశ్చర్యంగా అడిగింది ప్రీతి.

“ఏముంది. ఒకవేళ షాపువాడు జ్యూయలరీ మిస్ అయ్యాయని గమనించినా, శ్యామ్ తీశాడని గ్రహించినా అతడు ఈ కుర్రాడు ఎవరో నాకు తెలియదు, కూడా వుంటే మీ షాపులో పనిచేస్తున్నాడనుకొన్నానంటూ ఏవో కుంటిసాకులతో తప్పించుకుంటాడు. ఒకవేళ శ్యామ్ దొరికిపోతే శ్యామ్ దొంగవుతాడు. అతను మాత్రం పెద్దమనిషిగా ఉంటాడు” వివరంగా చెప్పాడు డేవిడ్.



“మైగాడ్! ఇలాంటివాళ్ళు కూడా ఉంటారా?” ఆశ్చర్యంగా అంది జ్యోతి.

“ఇలాంటివాళ్ళేంటి? ఇంతకన్నా దారుణంగా ఉండే వాళ్ళు ఉంటారు. ఆమధ్య సిస్టర్‌లా ప్రవర్తించాలి అని నన్ను తీసుకెళ్ళినవాడు ఎంత వరస్టుగా బిహేవ్ చేశాడనుకున్నావు. వాడికి నిజంగా సిస్టర్ లేదు కనుక బ్రతికిపోయాడు. లేదంటే అదే నిజంగా నేనే వాడి చెల్లెల్ని అయి వుంటే, వాడ్ని షూట్ చేసి, వాడి చెల్లెలుగా పుట్టినందుకు నన్ను నేను షూట్ చేసుకుందును” ఆవేశంగా అంది ప్రీతి.

“అది సరే కాని, ఇంతకీ నువ్వెలా బయట పడ్డావురా?” ఆసక్తిగా అడిగింది ఏపిల్.

“ఏముంది. వాడు చెప్పిన పాత ప్లానే. ఇప్పుడే బాత్‌రూమ్‌కి వెళ్ళొస్తానని పారిపోయి వచ్చేశాను” శ్యామ్ చెప్పిన తీరుకి అంతా ఫక్కుమన్నారు.

“శ్యామ్ శ్యామ్!” పిలుస్తూ వచ్చాడు రాఘవ.

గభాలున లేచి “సార్” అన్నాడు శ్యామ్.

“ఉదయం నువ్వెళ్ళిన పార్టీతో నువ్వు సరిగ్గా బిహేవ్ చేయలేదుట. కనీసం అతనితో చెప్పనైనా చెప్పకుండా వచ్చేశావుట. ఆయన ఆఫీస్ రూమ్ దగ్గర నిలబడి అరుస్తున్నాడు. ఏమిటిదంతా? మన ఉద్యోగాలు లేక బ్రతుకుతెరువు కోసం చదువు, సంస్కారం ఉండీ, తెలిసి తెలిసి ఈ నిత్యనాటకాలు ఏదో టైమ్‌పాస్ కోసం ఆడుతున్నామనుకొన్నావా? ఏవో కారణాల వల్ల అయినవాళ్ళకి, వాళ్ళ ఆప్యాయతలకు దూరమైనవారికి మనకు చేతనైన ఓదార్పును, ఊరటను అందించే సదుద్దేశ్యంతో ప్రారంభించిన సంస్థ ఇది. అందుకే మన సంస్థ పేరు కూడా ‘సహృదయ’ అని పెట్టాం. కానీ ఈరోజు నువ్వు చేసిన పనికి ఆ వ్యక్తి చేసే యాగీకి రేపటి నుండి మరో కస్టమర్ మన గుమ్మం ఎక్కుతాడా?” ఆగ్రహంగా అడిగాడు.

“అది కాదు సార్” చెప్పబోయాడు శ్యామ్.

“షటప్! నీ సంజాయిషీ నాకక్కరలేదు. నువ్వే స్థితిలో ఇక్కడికి వచ్చావో మర్చిపోకు. రోగిష్టి తల్లికి గుప్పెడు మెతుకులు పెట్టడం కోసం ఆగిన ప్రతి కారు తుడుస్తూ అడుక్కుతినే నిన్ను తీసుకొచ్చి ట్రయినింగ్ ఇచ్చి మనిషిని చేసింది ఈ సంస్థ, మేము. అది మర్చిపోయి, వచ్చిన కష్టమర్లతో నీ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించి సంస్థను దెబ్బతీస్తే నీతోపాటు మేమంతా కూడా రోడ్డున పడాలి” తీవ్రంగా అన్నాడు.

కళ్ళనిండా నీళ్ళతో వెక్కుతూ ఉండిపోయాడు శ్యామ్.

“రాఘవ..ప్లీజ్, అసలేం జరిగిందో విను” అంటూ ఒక్కొక్కరుగా జ్యోతి, ప్రీతి, డేవిడ్- శ్యామ్‌కి ఎదురైన పరిస్థితి వివరించారు.

రాఘవ కోపం మంచులా కరిగిపోయింది. శ్యామ్ దగ్గరకి వెళ్ళి కన్నీరు తుడిచి-

“ఐయామ్ సారీ శ్యామ్. ఆ కస్టమర్ మాట్లాడిన తీరుకి నాకు పిచ్చికోపంతో మతిపోయింది. అందుకే నోటికొచ్చినట్లు వాగాను. ఇలారా..” అంటూ శ్యామ్‌ని ఒక కుర్చీమీద కూర్చోపెట్టి తను నేలమీద కూర్చొని “మనం నడుపుతున్నది కూడా నాటకాల సంస్థ. మనకున్న ప్లస్ పాయింట్స్ స్టేజ్, పోర్షన్స్, కేరక్టర్స్, కాస్ట్యూమ్స్- ఇవన్నీ వేటికవే సమకూరతాయి. ఆఖరికి ఆడియన్స్ వాళ్ళ ప్రతిస్పందనలు అన్నీ సహజంగానే ఉంటాయి. ఎందుకంటే మనం నటించేది నిజజీవితంలో కనుక. అమెరికా, జపాన్ వంటి మనీ మైండెడ్ దేశాల్లో మన సంస్థ లాంటివి చాలా కామన్. కానీ మనదేశం వరకు అయిన వాళ్ళని అద్దెకు తెచ్చుకోవడం, అనురాగాన్ని గంటకి, పూటకి, రోజుకి డబ్బిచ్చి కొనుక్కోవడం ఇంకా అంతగా మింగుడుపడని విషయాలు. ఇప్పుడిప్పుడే దూరమైన,

## ప్రాభవం

కొత్త కొత్త హీరోయిన్లు వచ్చి ఓ వెలుగు వెలిగి అంతర్ధానమైపోతున్న రోజులివి. ఈ నేపథ్యంలో అలనాటి తారలు వెండితెరనుంచి బుల్లితెరకి తమ ప్రస్థానాన్ని కొనసాగిస్తే ప్రేక్షకుల స్పందన ఎలా ఉంటుంది? చాలామంది తక్కువగానే ఉంటుందంటూ సమాధానం చెబుతారు. అయితే ఈ సమాధానం శ్రీదేవి విషయంలో తప్పని చెప్పక తప్పదు. అలనాడు వెండితెరపై వెలిగిన శ్రీదేవి తన అందం, అభినయంతో అందరి హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించుకుంది. సహారా టెలివిజన్‌లో ప్రసారం అవుతున్న ‘మాలినీ అయ్యర్’ సీరియల్ ఆమెలోని నటనా చాతుర్యానికి అద్దం పడుతోంది. సంప్రదాయ చీరకట్టులో భారతీయతకి ప్రతినిధిగా ఆమె ఈ సీరియల్ హోర్డింగ్స్‌లో కన్పిస్తూ అందర్నీ ఆశ్చర్యచకితుల్ని చేస్తోంది. ఆమె ముగ్ధమనోహరమైన రూపం బుల్లితెర అభిమానులకి ఆనందాన్నిస్తోంది.

పొందలేని ప్రేమలను తాత్కాలికంగానైనా పొందడం లోని ఆత్మతృప్తిని అనుభవిస్తున్నారు. అదే ఆ న 'సహృదయ' మనుగడకు ఆధారం. అందుకే నేను ంత ఆవేశపడ్డాను" మృదువుగా వివరించాడు.

"నాకు తెలుస్తోంది సార్!" శ్యామ్ మెల్లగా అన్నాడు.రాఘవ పైకి లేచాడు. "ఓ.కె. ఫ్రెండ్స్. ఆ రాస్కెల్ గురించి నేను చూసుకొంటాను. మీరు ఇంక దానిగురించి మర్చిపోయి రేపటి వర్క్ చూసుకోండి. జ్యోతి! యు ప్లీజ్ కమ్ విత్ మి. నీతో ఓ అసైన్‌మెంట్ గురించి చర్చించాలి" చెప్పి బయటకి నడిచాడు. అతన్ని అనుసరించింది జ్యోతి."ప్రీతి, శ్యామ్, ఏపిల్- ఇలా దగ్గరకి రండి. ఇదిగో మనం చేయవల్సిన నెక్ట్స్ వర్క్" తన చేతిలో కాగితాలు చూపిస్తు పిలిచాడు డేవిడ్.

ముగ్గురు అతనికి దగ్గరగా ఛైర్స్ లాక్కు కూర్చుని, ఆసక్తిగా చెప్పింది వినసాగారు.

* * *

"హేపీ బర్త్‌డే మమ్మీ!" ఉదయాన్నే తనకిష్టమైన పసుపు గులాబీలతో, చిరునవ్వుతో నిలబడ్డ ఆ నలుగుర్ని ఆశ్చర్యంగా చూసింది శారద.

"ఏమిటమ్మా అలా చూస్తున్నావు? నేను కళ్యాణ్‌ని" నవ్వుతూ పలకరించాడు.

"బావుంది మీరు చెప్పేది. మనం ఇండియా బదిలీ అయ్యి ఐదేళ్ళు అయ్యింది. ఈ ఐదేళ్ళలో మనమూ మారాం, అత్తయ్యకి వయసయ్యింది. గుర్తించడానికి టైమ్ పడుతుందిలెండి" నవ్వుతూ అంది శ్రావణి.

"మెనీ హేపీ రిటన్స్ ఆఫ్ ది డే గ్రానీ" చెరోపక్క నుండి కౌగలించుకున్నారు రింకీ, రాజేష్. మెల్లగా శారద మొహంలోకి సంతోషం చేరుకుంది. "మీరు మీరొస్తారని నేనూహించలేదు" తడబాటుగా అంది.

"అమ్మా! పిల్లల భవిష్యత్ కోసం, ఒప్పుకొన్న బాధ్యతల కోసం నీకు దూరంగా ఉంటున్నాం. కానీ మా మనసు ఎప్పుడూ నీదగ్గరే ఉంటుంది. ఈ ఇంటిని, దేశాన్ని వదిలి నువ్వు మాతో రాగలిగితే ఈ ఎడం ఎప్పటికీ ఉండదు" అభిమానంగా అన్నాడు కళ్యాణ్.

"అది సాధ్యం కాదులే నాన్నా!" కళ్ళనిండా ఆప్యాయతతో కొడుకు తల నిమిరుతూ అంది శారద.

"పుట్టినరోజునాడు అత్తయ్యని ఏడిపిస్తారా ఏం? రండి అత్తయ్యా! ఈరోజు పూర్తిగా మాది. మిమ్మల్ని అలంకరించడం, మీకు నచ్చినవి వండిపెట్టడం, మిమ్మల్ని సంతోషపరచడం అన్నీ మేం చూసుకొంటాం. యు జస్ట్ ఎంజాయ్ ద డే, దట్సాల్" చనువుగా శారదతో అంది శ్రావణి.

ఆ క్షణం నుండి ఐదేళ్ళుగా శారద జీవితంతో పెనవేసుకున్న ఒంటరితనం, నిశ్శబ్దం, నిర్లిప్తం ఆ ఇంటినుండి పారిపోయాయి. పిల్లల కేరింతలు, కొడుకు, కోడలు చూపే ఆప్యాయత, అభిమానాలలో నిలువెల్లా తడిసి తబ్బిబ్బయ్యింది శారద. ఆమె ఎంతగా వారితో మమేకమయ్యిందంటే, ఆ రాత్రి భోజనాల అనంతరం కళ్యాణ్ "ఇక మేం వెళ్ళొస్తామమ్మా! ఫ్లయిట్‌కి టైమయ్యింది" అంటే గభాలున అతని చెయ్యి పట్టుకొని "ఏరా! ఎప్పటికీ నాదగ్గర ఉండలేవూ" బేలగా అడిగింది.

"బంధాలు, బాధ్యతలకు కట్టుబడిన మనుషులం మనం. అంత సులువుగా వదులుకు రాలేము. కానీ నీకోసం వాటిని వదిలించుకు రావడానికి ప్రయత్నిస్తాం. ఇప్పటికి పంపిపెట్టు" రిక్వెస్ట్‌గా అడిగాడు.

ఏదో స్వప్నం విడినట్లు మెల్లగా వొదిలేసింది శారద.శ్రావణితో కలిసి తల్లి పాదాలకు నమస్కరించాడు కళ్యాణ్. రింకీ, రాజేష్ చెరోపక్కా శారదకి ముద్దులిచ్చి "బాయ్ గ్రానీ! త్వరలోనే మళ్ళీ వస్తాం" అంటూ వీడ్కోలు తీసుకున్నారు. కన్నీళ్ళతో కన్నబిడ్డను సాగనంపినట్లు సాగనంపింది శారద.

వాళ్ళెక్కిన టాక్సీ మెల్లగా ముందుకు కదిలిపోయింది.కొడుకు, కోడలు, మనవలతో పంచుకొన్న ఆనందాన్ని మనసంతా నింపుకొని శారద మిగిలిపోయింది.

* * *

"డేవిడ్ ఇప్పుడు మనమెళ్ళేది ఆఫీస్‌కేనా?" ఇద్దరు పిల్లల తల్లిలా హుందాగా కనిపించేందుకు వేసుకున్న ముడి విప్పి జుట్టును స్వేచ్ఛగా వదిలేస్తూ అడిగింది ప్రీతి."ఆ! ఇక్కడి రిపోర్ట్ ఆఫీసులో అందజేసి నేను మళ్ళీ ఇంటికి వెళ్ళాలి" పెట్టుకున్న గాగుల్స్, కోటు తీసి మడతపెట్టి సూట్‌కేస్‌లో పెట్టుకుంటూ అన్నాడు డేవిడ్.

"అంకుల్! పాపం ఆ గ్రానీని చూస్తే జాలేస్తోంది కదూ! ఆవిడ కొడుకు అమెరికాలో ఎందుకూ? హాయిగా ఇండియాలో ఇక్కడే ఉండొచ్చుగా?" ఏపిల్ అడిగింది."వాళ్ళ ప్రాబ్లమ్స్ ఏమున్నాయో మనకెలా తెలుస్తాయి. అయినా మనం ఆలోచించవలసింది అయిపోయిన డ్యూటీ గురించి కాదు, చెయ్యాల్సిన దానిగురించి. డ్రయివర్, 'సహృదయ' దగ్గరకి పోనీయ్" డేవిడ్ వారించాడు.

వారి జీవన నాటకంలో ఒక అంకం ముగిసింది. మరో అంకానికి తెరతీయవలసి ఉంది. ♣

## PARTICULARS OF OWNERSHIP IN RESPECT OF ANDHRA BHOOMI SACHITRA VARA PATRIKA FORM IV

| | |
|---|---|
| 1. Place of Publication: | Secunderabad |
| 2. Periodicity of its Publication: | Weekly |
| 3. Printer's | |
| a. Name | O.Thomas |
| b. Whether Citizen of India: | Yes |
| c. Address: | Plot No.31,Saibaba Officers Colony, Sainikpuri Post, Secunderabad |
| 4. Publisher's | |
| a. Name | O.Thomas |
| b. Whether Citizen of India: | Yes |
| c. Address: | Plot No.31,Saibaba Officers Colony, Sainikpuri Post, Secunderabad |
| 5. Editor's | |
| a. Name: | T.Venkatram Reddy |
| b. Whether Citizen of India: | Yes |
| c. Address: | 8-2-703/A/6/3, Road No.12 Banjara Hills, Hyderabad |
| 6. Name and address of individuals who own the newspaper and partners or shareholders holding more than one percent of the total capital | 1.T.Venkatram Reddy 8-2-703/A/6/3, RoadNo.12 Banjara Hills, Hyderabad<br>2.T.Vinayak Ravi Reddy 6-3-898, Somajiguda Hyderabad. |

I, O.Thomas hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
Signature of Publisher

Date: 1 3-2004